
ప్రజాశక్తి
శనివారం 25 నవంబర్ 2023
5
విజయనగరం



పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు

ప్రజాశక్తి-విజయనగరం

బాలికపై అత్యాచారానికి పాల్పడిన గుర్ల మండలం పెనుబర్తి గ్రామానికి చెందిన యాళ్ల గణపతి(29)కి ప్రత్యేక పోక్సో న్యాయ స్థానం 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.5వేలు జరిమానా విధించింది. ఈమేరకు శుక్రవారం తీర్పు వెల్లడించినట్లు ఎస్పి ఎం.దీపిక తెలిపారు. బాలికపై అత్యాచారానికి పాల్పడినట్లు బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో ఈ ఏడాది ఫిబ్రవరిలో గుర్ల పోలీసు స్టేషనులో కేసు నమోదైంది. అప్పటి దిశ మహిళా పిఎస్ డిఎస్పి ఎం.వెంకటేశ్వర్లు దర్యాప్తు చేపట్టి, నిందితుడిని అరెస్టు చేసి, న్యాయ స్థానంలోఅభియోగ పత్రం దాఖలు చేశారు. ఈ కేసును ప్రాధాన్యత కేసుల జాబితాలో చేర్చి, 9మాసాల్లోనే ప్రాసిక్యూషన్ పూర్తయ్యేలా చర్యలు చేపట్టారు. నిందితుడు అత్యాచారానికి పాల్పడినట్లు నేరం రుజువు కావడంతో పోక్సో కోర్టు స్పెషల్ జడ్జి కె.నాగమణి నిందితుడికి 20ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు.

వైసిపికి రహదారి కుదుపులు

వైసిపి ఎన్నికల దారిలో రహదారి కుదుపులు ఎక్కువగానే కనిపిస్తున్నాయి. ఇవి ఓట్ల రూపంలో ఆ పార్టీకి నష్టం చేకూర్చే ప్రమాదం కూడా కనిపిస్తోంది. తాజాగా రాజాం నియోజకవర్గంలో జరిగిన సంఘటన విజయనగరం ఉమ్మడి జిల్లాలో రహదారి సమస్యలు మరోసారి తెరపైకి వచ్చాయి. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినప్పటికీ అభివృద్ధి, మౌలిక సదుపాయాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదనేది జనం నుంచి వినిపిస్తున్న మాట. అందుకు తగ్గట్టే జిల్లాలోని రహదారులు కూడా అధ్వానంగా ఉన్నాయి.

- రాజాంలో స్థానిక ఎమ్మెల్యే నిలదీత
- కురుపాంలో నిత్యం నిరసనలే
- కొత్తవలసలో యథావిధి
- దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ ఇవే సమస్యలు
- నిరాశ, అసహనంతో ప్రజానీకం



రాజాంలో ఎమ్మెల్యేను నిలదీస్తున్న స్థానికులు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

రాజాం - డోలపేట మధ్య రహదారి అస్తవ్యస్తంగా మారింది. చిన్నపాటి చినుకులు పడినా వాహనాలే కాదు, కాలినడకకు కూడా ఆటంకంగా మారుతోంది. అనేక సార్లు ప్రమాదాలు సైతం చోటు చేసుకుంటున్నాయి. ఇదే రహదారిలో చెరకు లోడుతో సంకిలి వెళ్తున్న లారీ కూరుకుపోయింది. ట్రాఫిక్ స్తంభించింది. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న స్థానిక ఎమ్మెల్యే కంబాల జోగులను ప్రజానీకం చుట్టుముట్టి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడి నుంచి వెంటనే వెళ్లకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించడంతో ఆయన ద్విచక్ర వాహనంపై వెళ్లాల్సివచ్చింది. దీంతో పాటు రాజాం పట్టణంలోని రహదారి విస్తరణ పనులపైనా జనం ఆగ్రహంతో ఉన్నారు. ముఖ్యంగా అంబేద్కర్ కూడలి నుంచి జిఎంఆర్ ఐటి ప్రాంగణం వరకు, బొబ్బిలి రహదారి జంక్షన్ నుంచి గాయిత్రీ కాలనీవరకు రహదారి విస్తరణ పనులు చేపట్టాలని చాలా కాలం క్రితమే నిర్ణయించారు. రూ.20కోట్లతో తలపెట్టిన ఈ పనులకు జిల్లాకు చెందిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ శంకుస్థాపన కూడా చేశారు. తీరా ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించక పోవడంతో పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. దీంతో, రహదారులు అధ్వానంగా ఉన్నాయి. అటు మన్యం జిల్లాలోని కురుపాం నియోజకవర్గంలో కొమరాడ - రాయగడ రోడ్డు కూడా వర్షాకాలంలో చెరువులను తలపిస్తోంది. రహదారిపై పొడవునా ఉన్న గ్రామాల ప్రజానీకం సిపిఎం ఆధ్వర్యాన నిత్యం నిరసన కార్యక్రమాలు చేపడుతున్న సంగతి తెలిసిందే. ఓ సందర్భంలో రహదారిపై ఉబాలు పట్టి వరినాట్లు వేసినా పాలకుల్లో చలనం రాలేదు. దీంతో, ఈ రహదారిలో ఎప్పటికప్పుడు ప్రమాదాలు జరుగుతునే ఉన్నాయి.

వేపాడ మండలంలో సోంపురం జంక్షన్ నుంచి ఆనందపురం కూడలి వరకు 16కిలోమీటర్ల రోడ్డు పనులు ప్రారంభించి ఏళ్లు గడుస్తున్నా పూర్తి చేయలేదు. ఈ రహదారిలో క్వారీ లారీలు అధిక లోడుతో తిరగడం వల్ల రోడ్డు నిర్మాణానికి వేసిన మెటల్ తేలిపోతోంది. వీలుపర్తి రోడ్డు నుంచి కడకొండకు సుమారు కిలోమీటరు వరకు వేసిన పక్కా రోడ్డు బూడిదగా మారిపోయింది. నిధులు మంజూరైనట్లు చెప్పడమే తప్ప పనులు మాత్రం చేపట్టకపోవడంతో గిరిజన గ్రామాల ప్రజలకు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. ఇదే మండల ప్రధాన రహదారి నుంచి ఆతవ గ్రామానికి వెళ్లే రెండు కిలోమీటర్ల రోడ్డు పూర్తిగా శిథిలమైంది. ఎమ్మెల్యే గ్రాంట్ నుంచి నిధులు మంజూరు కావడంతో కాంట్రాక్టరు పని ప్రారంభించారు. చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోవడంతో పని నిలిపివేశారు. విశాఖపట్నం నుంచి శృంగవరపుకోట మీదుగా అరకు వెళ్లే హైవే నుంచి ముకుందపురం గ్రామానికి ఉన్న సుమారు ఒకటిన్నర కిలోమీటర్ల మేర రోడ్డు గోతులమయమైంది. ప్రమాదకరంగా గోతులు ఏర్పడటంతో ఈ రోడ్డుపై ప్రయాణించడానికి ముకుందపురం, ఓబులయ్యపాలెం గ్రామస్తులు భయపడుతున్నారు.



గొల్లపల్లి వద్ద రహదారిపై గోతిలో దిగబడిన లారీ

ఎస్.కోట నియోజకవర్గం కొత్తవలస మండల కేంద్రంలో మూడు రోడ్లు జంక్షన్ గుంతల మయంగా మారింది. వర్షాలు పడినప్పుడు నీరు చేరడంతోపాటు మిగిలిన సమయంలో

గజపతినగరం నియోజకవర్గంలోని గజపతినగరం, లోగిశ రోడ్డు కూడా చాలా కాలంగా అధ్వానంగా ఉంది. ఈ రహదారికి నిధులు మంజూరైన ప్పటికీ పనులు నత్తనడకన సాగడంతో ప్రజా ప్రతినిధులపైనా, అధికారులపైనా ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

దుమ్ముధూళితో ప్రజలు అవస్థలు పడుతున్నారు. దీన్ని బాగు చేయాలంటూ ఇటీవల సిపిఎం ఆధ్వర్యాన స్థానికులు ధర్నా కూడా చేపట్టారు. వేపాడ గ్రామీణ ప్రాంతాల రహదారుల నిర్మాణాలకు గ్రహణం పట్టింది. ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు పనులు నిలిపేశారు. రహదారి పనులు ఎక్కడికక్కడ ఆగిపోవడంతో వాహన దారులకు, ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. అర్థాంతరంగా పనులు నిలిపేసిన రోడ్లపై క్వారీ లారీలు, భారీ వాహనాలు రాకపోకలు సాగించడంతో రహదారులు ఛిద్రమవుతున్నాయి. దీంతో ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు.

ఉమ్మడి విజయనగరం జిల్లాలో మిగిలిన నియోజకవర్గాల్లోనూ ఇదే పరిస్థితి ఉండడంతో రహదారులపై చూపిన నిర్లక్ష్యం వైసిపి వచ్చే ఎన్నికల్లో గట్టి దెబ్బతగిలే అవకాశం ఉందని పలువురు చర్చించు కుంటున్నారు.

అర్హులైన ప్రతిఒక్కరికీ ఓటుహక్కు

- దరఖాస్తుల పరిశీలన 15 రోజుల్లోనే
- తప్పుడు ఫిర్యాదులపై చర్యలు
- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ నాగలక్ష్మి



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

ప్రజాశక్తి-విజయనగరం

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా వచ్చే ఫారమ్ 6, 7, 8 పరిశీలన 15 రోజుల్లోనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి స్పష్టం చేశారు. ఇతర ధరఖాస్తులను 30రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై వివిధ నియోజకవర్గాల ఇఆర్ఒలు, ఆర్‌డిఒలు, ఎఇఆర్ఒలు, ఎన్నికల డిటిలతో కలెక్టరేట్ నుంచి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండలాల వారీగా సమీక్షించారు. కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ జాబితాలో ఒకే డోరు నెంబరుతో అధికంగా ఓటర్లు ఉన్నవారిని, ఒకే ఇంటిలో పది మంది కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉన్నవాటిని వెంటనే పరిశీలించి సరి చేయాలన్నారు. అలాగే వందేళ్లు దాటిన వారు జిల్లాలో 23 మంది వరకు ఉన్నారని, వీరి ఇళ్లకు వెళ్లి తనిఖీ నిర్వహించాలని సూచించారు. కొంతమంది పేర్లు ఓటర్ల జాబితాలో కనిపించడం లేదన్న ఫిర్యాదులు వస్తున్నాయని, అటువంటి వాటిని పరిశీలించి అర్హులైన వారి పేర్లను చేర్చాలని ఆదేశించారు. మరణించిన వారి పేర్లు జాబితాల్లో ఉన్నాయన్న ఫిర్యాదులు కూడా అందుతున్నాయని, మరణించిన కుటుంబ సభ్యులకు నోటీసు ఇచ్చి పేర్లు తొలగించాలని సూచించారు. దీనికోసం మరణ ధ్రువీకరణ పత్రం అక్కరలేదని, పంచానామా నిర్వహించి కూడా వారి పేర్లను జాబితాల నుంచి తొలగించవచ్చునని చెప్పారు. నవంబరు 30 నాటికి మరణించిన వారి పేర్లను జాబితాలనుంచి తొలగించి, ఖచ్చితమైన జాబితాలను రూపొందించాలని ఆదేశించారు. తప్పుడు ఫిర్యాదులు, తప్పుడు ధ్రువీకరణలు ఇచ్చిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చే శని, ఆదివారాల్లో జరిగే ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమంపై దృష్టి పెట్టి, అర్హులైన వారందరినీ ఓటర్లుగా చేర్పించాలని చెప్పారు. ముఖ్యంగా 18, 19 ఏళ్ల వారిపై దృష్టి సారించాలని, అందరినీ ఓటర్లుగా నమోదు చేయాలని కోరారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్ఒ ఎస్‌డి అనిత, ఆర్‌డిఒలు, ఇఆర్ఒలు పాల్గొన్నారు.

సిఐటియులోకి జోనల్ వర్క్‌షాప్ అవుట్ సోర్సింగ్ కార్మికులు



సిఐటియులో చేరిన వారితో మాట్లాడుతున్న రాష్ట్ర కన్వీనర్ తులసీరామ్

ప్రజాశక్తి-విజయనగరం కోట

ఎపిఎస్ఆర్‌టిసి జోనల్ వర్కుషాప్ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులు శుక్రవారం సిఐటియులో చేరారు. ఈ సందర్భంగా కార్మికులను ఆ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ వి.తులసీరామ్, జిల్లా కన్వీనర్ ఎ.జగన్ మోహన్‌రావు అభినందించారు. అనంతరం వర్క్‌షాప్ మేనేజర్ జి.వరలక్ష్మి కలిసి సమస్యలపై వినతి అందజేశారు. సర్క్యులర్ ప్రకారం ప్రతి నెల 10వ తేదీ లోపు కార్మికులకు జీతాలు చెల్లించాలని, లేబర్ హాలిడేస్ కార్మికులందరికీ అమలు చేయాలని, ఇఎస్ఐలో కుటుంబ సభ్యులంరినీ యాడ్ చేయాలని, పిఎఫ్ రసీదులను సంవత్సరం అనంతరం కార్మికులకు ఇవ్వాలని, కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వడంతోపాటు థర్డ్ పార్టీ విధానం రద్దుచేసి సంస్థ ద్వారా జీతాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అనంతరం ఆరుగురితో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

మహిళలపై దాడులకు పాల్పడిన

నిందితులకు కఠిన శిక్ష పడాలి

ఎస్‌పి ఎం.దీపిక



మాట్లాడుతున్న ఎస్‌పి ఎం.దీపిక

ప్రజాశక్తి-విజయనగరం

మహిళలపై జరిగే దాడుల్లో నమోదైన కేసుల్లో నిందితులకు కఠిన శిక్ష పడేలా దర్యాప్తు క్షుణ్ణంగా చేయాలని ఎస్‌పి. ఎం.దీపిక పోలీసు అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నేర సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్‌పి వివిధ పోలీసు స్టేషనుల్లో నమోదైన కేసుల దర్యాప్తు ప్రగతిని సమీక్షించారు. రాత్రి పెట్రోలింగు, గస్తీని ముమ్మరం చేయాలని, ఎటిఎం కేంద్రాలను తరుచూ తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. చైన్ స్నాచింగ్స్ జరిగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి నిఘా పెట్టాలని, చోరీల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని, రహదారి భద్రతపై ప్రజలకు మరింతగా అవగాహన కల్పించాలని సూచించారు. డిసెంబరు 9న నిర్వహించే లోక్ అదాలత్ లో ఎక్కువ ఐపిసి కేసులు డిస్పోజ్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. 10లీటర్ల ఐఎంఎఫ్ఎల్ కన్నా తక్కువగా పట్టుబడిన ఎక్సైజ్ కేసుల్లో నిందితులతో చలానాలు కట్టించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం పలు కేసుల ఛేదనలో కృషి చేసిన ఎస్ఐలకు, కానిస్టేబుళ్లను ఎస్‌పి అభినందించి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను అందజేసారు. సమావేశంలో అదనపు ఎస్‌పి అస్మా ఫర్హీన్, ఎస్ఇబి అదనపు ఎస్‌పి ఎస్. వెంకటరావు, డిఎస్‌పిలు ఆర్.గోవిందరావు, పి.శ్రీధర్, ఎఎస్ చక్రవర్తి, యూనివర్స్, న్యాయ సలహాదారులు వై. పరశురాం, పలువురు సిఐలు , ఎస్ఐలు పాల్గొన్నారు.

పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నగరంలోని 27 డివిజన్ జొన్న గుడ్డి పరిసర ప్రాంతాలకు ప్రజలకు శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి పైపులైన్లు ఏర్పాటు ప్రక్రియకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రూ.39 లక్షలతో నిర్మిస్తున్న పైప్ లైన్ ల ప్రక్రియ వల్ల ప్రతి ఒక్కరికి తాగునీరు అందుతుందన్నారు. నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు కోట్లది రూపాయలు వెచ్చించామన్నారు. స్టోరేజ్ పాయింట్లను పెంచామన్నారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. గ్రూప్ హౌస్ లతో పాటు అపార్ట్‌మెంట్లకు కూడా కుళాయి కనెక్షన్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మేయరు విజయలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ దుప్పాడ సునీత, జోనల్ ఇన్చార్జిలు రెడ్డి గురుమూర్తి, బొద్దాన అప్పారావు, మాజీ కౌన్సిలర్లు సునీత, దుప్పాడ పైడి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మెకు సంపూర్ణ మద్దతు

రౌండ్‌టేబుల్ సమావేశంలో రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నిర్ణయం



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు సమస్యలు పరిష్కారానికి, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు కోసం వచ్చేనెల 8న చేపట్టనున్న సమ్మెకు సంపూర్ణ సహకారం అందిస్తామని పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు నాయకులు తెలిపారు. శుక్రవారం అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కెఎల్ పురం ప్రజాసంఘాల కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం యూనియన్ జిల్లా అధ్యక్షులు బి.పైడిరాజు అధ్యక్షతన జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ రంగాలను, సేవా రంగాలని పూర్తిగా నాశనం చేయడానికి కంకణం కట్టుకున్నాయని అన్నారు. పిల్లలకు పోషణ అందిస్తున్న అంగన్వాడీలకు పౌష్టికాహారం లేకుండా చేస్తున్నాయని, కనీస వేతనాలు అమలు చేయటం లేదని అన్నారు. అంగన్వాడీ వ్యవస్థను నాశనం చేయడానికి నూతన విద్యా విధానాన్ని తీసుకొచ్చారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఐసిడిఎస్ రక్షణకు ప్రజా పోరాటాలు పెద్ద ఎత్తున చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. జనసేన నాయకులు రామచంద్రరాజు మాట్లాడుతూ రిటైర్మెంట్ బెనిఫిట్‌లు, ఇతర సదుపాయాలు కల్పించకపోవడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని పేర్కొన్నారు. టిడిపి నాయకులు బెవర భరత్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం సమస్యలపై పోరాడుతున్న ప్రజలపై అణచివేతకు పాల్పడుతోందని అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు కోటేశ్వరరావు మాట్లాడుతూ డిమాండ్ల సాధనకు పోరాడుతున్న అంగన్‌వాడీలకు సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. లోక్‌సత్తా నాయకులు రాజారావు మాట్లాడుతూ కష్టానికి తగ్గ వేతనాలు ఇవ్వకపోవడం చాలా దుర్మార్గమన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కడం దుర్మార్గమని తెలిపారు. ఐఎన్‌టియుసి నాయకులు శంకర్రావు మాట్లాడుతూ న్యాయమైన ఈ పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నామన్నారు . ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు కె.అప్పలసూరి మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన హామీలు వమ్ము చేయడం తగదని అన్నారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి శంకర్రావు మాట్లాడుతూ జగన్ దిగిచ్చే వరకు పోరాటం కొనసాగించాలని అంగన్వాడీలకు పిలుపునిచ్చారు. ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సుధారాణి మాట్లాడుతూ బడ్జెట్ పెంచడం, సౌకర్యాలు కల్పించడం, సంస్థాగతం చేయడం వంటివి చేయకుండా ఐసిడిఎస్‌ను ఎత్తివేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవడం దుర్మార్గమని అన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి పి రమణమ్మ మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలకు సేవ చేస్తున్న అంగన్వాడీల పట్ల ప్రభుత్వాలు చిన్నచూపు చూడడం సరైనది కాదని తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి. రామ్మోహన్ మాట్లాడుతూ నూతన విద్యా విధానంలో భాగంగా పిల్లలకు పౌష్టికాహారం, చదువు లేకుండా చేయడానికి చేస్తున్న కుట్రను పోరాటాలతో తిప్పి కొట్టాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాస్ మాట్లాడుతూ కూలీలు. రైతులు, కార్మికులు బిడ్డలకు సేవ చేస్తున్న అంగన్‌వాడీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనసూయ మాట్లాడుతూ తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. మహిళా సాధికార తంటే స్కీం వర్కర్లను మోసం చేయడం కాదని తెలిపారు. జిల్లా గౌరవాధ్యక్షులు వి.లక్ష్మీ మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు చొరవ చేయాలని, తక్షణమే సమస్యలు పరిష్కరించాలని తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని అందరూ బలపరిచి సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాటాలు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కె. ప్రభావతి, కుమారి, శివ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి : పట్టణంలోని ప్రయివేటు ఫంక్షన్ హాల్‌లో అంగన్వాడీల సమ్మెకు మద్దతుగా రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జె. కామేశ్వరి అధ్యక్షత వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకర్రావు మాట్లాడుతూ అంగన్వాడీలకు సిఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలేవీ అమలు కాలేదన్నారు. టిడిపి జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు సుంకరి సాయి రమేష్ మాట్లాడుతూ అంగన్వాడీల పట్ల వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి సరైంది కాదన్నారు. అంగన్వాడీల పోరాటానికి టిడిపి పూర్తి మద్దతు ప్రకటిస్తుంద న్నారు. అంగన్వాడీల సమ్మెకు ఎఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, జనసేన వీర మహిళ రామలక్ష్మి, రైతు సంక్షేమ సంఘం నాయకులు వేమిరెడ్డి లక్ష్మునాయుడు, ఎస్ఎఫ్ఐ నాయకులు మణికుమార్, డివైఎఫ్ఐ నాయకులు కె.సురేష్, సిపిఎం బొబ్బిలి మండల కార్యదర్శి ఎస్.గోపాల్ మద్దతు తెలిపారు.

పేద విద్యార్థులంటే అంత చులకనా?

అధికారుల తీరుపై సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని ఆగ్రహం

ప్రజాశక్తి-వేపాడ

మండలంలోని బక్కునాయుడుపేట వద్దనున్న గురుకుల విద్యార్థినులంటే అధికారులకు అంత చులకనెందుకని సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ ఆగ్రహం వ్యక్తంచేశారు. శుక్రవారం వేపాడలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గురుకులంలో సుమారు 550 మంది నిరుపేద కుటుంబాలకు చెందిన బాలికలు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. గురుకులం చుట్టూ భయంకరమైన ముళ్లపొదలు, బండరాళ్లు ఉండటంతో విషసర్పాలకు నిలయంగా మారిందని, దీంతో విద్యార్థినులు తీవ్ర భయాందోళన చెందుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని సామాజిక కార్యకర్త ఆర్.అప్పారావు కలెక్టరేట్‌లో నిర్వహించే స్పందన కార్యక్రమంతోపాటు స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. కలెక్టర్ ఆదేశాలను సైతం స్థానిక ఎంపిడిఒ పట్టించుకోకపోవడం, తప్పుడు నివేదికలను ఉన్నతాధికారులకు సమర్పించడం దారుణమన్నారు. తప్పుడు నివేదికలపై ఉన్నతాధికారులకు తెలియజేసినా పట్టించుకోకపోవడం సమంజసం కాదన్నారు. దీన్నిబట్టి వసతిగృహాల్లో చదువుతున్న నిరుపేద కుటుంబాల బాలికలపై అధికారులకు ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థం చేసుకోవచ్చున్నారు. భవిష్యత్తులో గురుకుల విద్యార్థులు విషసర్పాల వల్ల ఏదైనా ప్రమాదం బారిన పడితే ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీశారు. విద్యార్థినుల పట్ల అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తామంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించకుంటే భవిష్యత్తు పరిణామాలకు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టంచేశారు.

యాంటీ బయోటిక్స్ వాడకంతో ముప్పు

ప్రజాశక్తి-విజయనగరం

యాంటిబయోటిక్స్ వాడకంతో ముప్పు పొంచి ఉందని డిఎంహెచ్ఒ ఎస్.భాస్కరరావు అన్నారు. ప్రజలలో యాంటీబయటిక్స్ వాడకం ఎక్కువగా ఉండడంతో దీన్ని తగ్గించేందుకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు శుక్రవారం జిల్లా వైద్యఆరోగ్య శాఖ కార్యాలయం వద్ద ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్ గురించి మాట్లాడారు. మనిషి శరీరంలో కంటికి కనిపించని సూక్ష్మమైన బాక్టీరియా, వైరస్, పారాసైట్ లు, ఫంగస్ వంటి అనేకమైన సూక్ష్మ క్రిములు తిరుగుతూనే వుంటాయని అన్నారు. వీటిలో కొన్ని రోగ నిరోధక వ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి ఆహారంలో పోషకాలను శరీరం శోషించుకోడానికి బాక్టీరియ, వైరస్‌లు తోడ్పతుంటాయని తెలిపారు. అయితే ఈ మైక్రోబ్స్ కేవలం మేలు చేయడమే కాదు కొన్ని సందర్భాలలో కీడు కూడా చేస్తాయన్నారు. మైక్రోబ్స్ ఔషద నిరోధక శక్తిని కాలానుగుణంగా పెంచుకుంటాయన్నారు. అందువలన సహజ పద్ధతిలో రోగ నిరోధక శక్తిని పెంచుకోవడం చాలా అవసరమని తెలిపారు. యాంటీబయోటిక్స్‌పై ఆధారపడడాన్నితగ్గించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మైక్రో బయాలజిస్టు డాక్టర్ అరుణశ్రీ, క్షయ నివారణ అధికారి డాక్టర్ రాణి,ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాకాధికారి ఎన్. సూర్యనారాయణ, జిల్లా టీకా అధికారి డాక్టర్ ఆర్.అచ్యుతకుమారి, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఆర్థిక స్థితిగతులు మెరుగు

టిడిపి రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ

ప్రజాశక్తి-శృంగవరపుకోట

మంచి విలువలతో కూడిన విద్య మన ఆర్థిక స్థితిగతులను మార్చుతుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ తెలిపారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో తెలుగు యువత వేపాడ మండల అధ్యక్షులు రామకృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన గొంప కృష్ణ విద్యాసంకల్పం పుస్తక వితరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇటీవల నిర్వహించిన మోడల్ టెస్టులో ప్రతిభ కనబర్చిన 175 మంది విద్యార్థులకు రూ.18 లక్షల విలువ చేసే పోటీ పరీక్షల పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఒక ప్రణాళిక ప్రకారం పోటీ పరీక్షలకు చదువుకుని ఉన్నత కొలువులు సాధించాలని సూచించారు. తాను రాజకీయాల్లో ఉన్నా, లేకున్నా నియోజకవర్గంలో ఉన్న యువత ఆకాంక్షలను తీర్చిదిద్దే విధంగా కృషి చేస్తానని హామీనిచ్చారు. వారం రోజుల్లో 100 మంది మహిళలకు బ్యూటిఫికేషన్, టైలరింగ్ వంటి శిక్షణ 3 నెలల పాటు ఇప్పించే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్టు ప్రకటించారు. పోటీ పరీక్షల్లో ప్రతిభను కనబరిచిన గనివాడ గౌరినాయుడు, పల్లి శ్రావణి, గోగాడ వెంకటరమణ ఎక్కడ కోచింగ్ తీసుకున్నా ఫీజులకు అవసరమైన నగదు అందిస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో టిడిపి విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు రాయవరపు చంద్రశేఖర్, జామి మండల అధ్యక్షుడు లగుడు రవికుమార్, సీనియర్ నాయకులు గుమ్మడి భారతి, జుత్తాడ రామసత్యం, లగుడు ఎర్నాయుడు, ఎం.మంగరాజు, జామి మాజీ సర్పంచ్ ఇప్పాక త్రివేణి, బంగారు నాయుడు పాల్గొన్నారు.



పోటీ పరీక్షల పుస్తకాలను పంపిణీ చేస్తున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ



సంతలో కాలిపోతున్న పాకలు

సవరవిల్లి సంతలో అగ్నిప్రమాదం

సుమారు 25 పాకలు దగ్ధం

ప్రజాశక్తి-భోగాపురం

మండలంలోని సవరవిల్లి గ్రామంలో శుక్రవారం అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో సుమారు 25 పాకలు దగ్ధమయ్యాయి. ఈ గ్రామంలో జాతీయ రహదారి ఆనుకొని మాజీ సర్పంచ్ ఇమంది కూర్మారావు స్థలంలో ప్రతి సోమవారం సంత జరుగుతుంది. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన చిరు వ్యాపారులు చిన్న పాకలు వేసుకొని వ్యాపారం సాగిస్తుంటారు. శుక్రవారం ఉదయం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించగా, ఆ సంతలో పాకలన్నీ కాలి బూడిదయ్యాయి. అయితే ఈ ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక యువత, మహిళలు మంటలు వ్యాపించకుండా ఆర్పేందుకు ప్రయత్నించారు. ఆ సమయంలో ఎక్కువ గాలివీయడంతో భారీగా మంటలు చెలరేగాయి. కొద్దిసేపటి తర్వాత ఫైర్ ఇంజన్ అక్కడికి వచ్చి మంటలు ఆర్పే ప్రయత్నం చేసింది. అయినప్పటికీ పాకలన్నీ పూర్తిగా కాలి బూడిదయ్యాయి. సర్పంచ్ ఉప్పాడ విజయభాస్కర్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. సమాచారం తెలిసిన వెంటనే రెవెన్యూ అధికారులు అక్కడికి చేరుకుని, ఘటనపై ఆరా తీశారు. ఆస్తి నష్టాన్ని అంచనా వేశారు.



ఉపకరణాలను పంపిణీ చేస్తున్న ఎమ్‌పి బెల్లాన, ఎమ్మెల్యే బొత్స

ట్రై సైకిళ్లు, వినికిడి యంత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-గజపతినగరం

ట్రై సైకిళ్లు, వినికిడి యంత్రాలను శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఎమ్‌పి బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్‌పి బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ 362 మందికి బ్యాటరీ సైకిల్, ట్రై సైకిళ్లు, వినికిడి యంత్రాలు వంటివి 689 పరికరాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే బొత్స మాట్లాడుతూ నియోజవర్గంలో 58 లక్షల రూపాయలతో పరికరాలను ఎమ్‌పి నిధుల నుండి అందిస్తున్నారని చెప్పారు. అర్హులెవరైనా ఉంటే వారిని కూడా గుర్తించి పరికరాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో నాలుగు మండలాల ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ మొబైల్ యాప్‌పై అవగాహన

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎంఆర్ డిగ్రీ కళాశాల యూత్ రెడ్ క్రాస్, ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ మొబైల్ యాప్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ జిల్లా సెక్రటరీ కె.సత్యం మాట్లాడుతూ మొబైల్ యాప్ ద్వారా రక్తదానం ఆవశ్యకత, పర్యావరణ పరిరక్షణ, విపత్తు నిర్వహణ, ప్రథమ చికిత్స, ఆరోగ్య శిబిరాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సేవలను మరింత విస్తృతపరిచేందుకు ఈ యాప్ సహాయపడుతుందని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ సాంబశివరావు మాట్లాడుతూ రెడ్ క్రాస్ మొబైల్ యాప్ ద్వారా మనం చేసే ప్రతి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను, పొందుపరచడమే కాకుండా మరెన్నో సేవా కార్యక్రమలను చేసేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎం. శ్రీకాంత్, జిల్లా యూత్ రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు జి. చంద్ర శేఖర్ రావు, జిల్లా ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డా.పి.ఎన్ బి.శర్మ, విష్ణు, చిన్నం నాయుడు, రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు అలుగోలు విద్యార్థి

ప్రజాశక్తి-నెల్లిమర్ల

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు అలుగోలు విద్యార్థి ఎంపికయ్యాడు. శుక్రవారం అలుగోలు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థి నక్కళ్ళ గంగరాజు రాష్ట్ర స్థాయి అండర్ -14 కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరిచాడు. దీంతో రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యాడు. గంగరాజును హెచ్‌ఎం జి.ఎస్ కాంతారావు, పీడీలు సూర్యారావు, షరీఫ్ అభినందించారు.

ఆర్థిక అక్షరాస్యత అవసరం

ప్రజాశక్తి-నెల్లిమర్ల

అందరికీ ఆర్థిక అక్షరాస్యత అవసరమని డిసిసిబి బ్రాంచ్ మేనేజర్ రజని అన్నారు. శుక్రవారం మండలంలోని పెదబూరాడపేటలో డిసిసిబి, తమ్ముల పేట పిఎసిఎస్ అధ్యక్షులు కొట్ల పైడినాయుడు ఆధ్వర్యంలో డిజిటల్ మొబిలైజేషన్, ఆర్థిక అక్షరాస్యత, జీరో బ్యాలెన్స్ ఖాతాలు, ఎఫ్‌డి, ఆర్‌డి, ఖాతాదార్ల మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా రజని మాట్లాడుతూ జీరో బ్యాలెన్స్ ఖాతాలు తెరిచి, రుణ సౌకర్యం పొందాలన్నారు. నాబార్డు ద్వారా రైతులకు, ఇతర అవసరాల రుణాలు అందిస్తున్నట్లు చెప్పారు. తమ బ్యాంకు పొదుపు ఖాతాలపై ఇతర బ్యాంకుల కంటే అత్యధిక వడ్డీ చెల్లిస్తోందన్నారు. డిసిసిబి ఆధ్వర్యంలో సహకార పరపతి సంఘాల ద్వారా అందిస్తున్న రుణాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంకు అధికారి శ్రీనివాస్, దంతలూరి జోగి జగన్నాధ రాజు, మక్కువ రమణ, వెంకట రమణ, సూపర్ వైజర్ భాస్కరరావు, సిఇఒ గౌరినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల ఆధునీకరణకు రూ.38.76 లక్షలు

ప్రజాశక్తి-రామభద్రపురం

మండలంలో 27 అంగన్వాడీ కేంద్రాల ఆధునీకరణకు రూ.38.76 లక్షలు మంజూరైనట్లు ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు తెలిపారు. శుక్రవారం ఎంపిపి కార్యాలయంలో మండలానికి మంజూరైన నిధులు, తల్లిదండ్రుల కమిటీల ఏర్పాటుపై ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఆయనను కలిసి చర్చించారు. మంజూరైన నిధులు సక్రమంగా వినియోగించి, అన్ని కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పనతో పాటు మరమ్మతులు సకాలంలో పూర్తి చేయాలని ఎంపిపి ఆదేశించారు. రామభద్రపురం-2, మిర్తివలస అంగన్వాడీ కేంద్రాలకు రూ.8.50 లక్షలతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం పరిధిలో తల్లిదండ్రుల కమిటీలను ఏర్పాటు చేసి, వారి ద్వారా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పర్యవేక్షకులు రత్నకుమారి, క్రిష్ణకుమారి, ఎస్.కుమారి తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలు రవాణా చేస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-బొబ్బిలి

మాదకద్రవ్యాలు రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఇబి ఇన్‌స్పెక్టర్ ఆర్.జైలీమ్ అన్నారు. మాదకద్రవ్యాల నివారణకు పాతబొబ్బిలి జంక్షన్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, నాటుసారా, ఇతర నిషేధిత డ్రగ్స్ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమంగా మద్యం తరలించినా కేసులు నమోదు చేస్తామన్నారు. మాదకద్రవ్యాలు, నాటుసారా, అక్రమ మద్యం నివారణకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ చిన్నంనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

సెంచూరియన్‌లో ఎన్‌సిసి అభ్యర్థుల ఎంపిక

ప్రజాశక్తి-నెల్లిమర్ల

ఈ విద్యా సంవత్సరం నుంచి సెంచూరియన్ విశ్వవిద్యాలయానికి ఎన్‌సిసి యూనిట్ మంజూరు కావడంతో అభ్యర్థుల ఎంపిక ప్రారంభమైంది. శుక్రవారం విశాఖపట్నం ఎన్‌సిసి-2 ఎపిఎయిర్ బెటాలియన్ నుంచి లెఫ్టినెంట్ కల్నల్ పల్లవి వర్మ ఆధ్వర్యంలో ఎంపిక ప్రక్రియను ప్రారంభించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ఎస్.వర్మ, ఎన్.సి.సి. అధికారి డాక్టర్ అంథోని సతీష్, సుబేదార్ చంద్రశేఖర్, హవల్దార్ శివకుమార్ పాల్గొన్నారు.

150 మందికి దంత పరీక్షలు

ప్రజాశక్తి - జామి

మండలంలోని భీమసింగి గ్రామంలో సచివాలయం వద్ద అనిల్ నీరుకొండ దంత వైద్య కళాశాల వారితో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని సర్పంచ్ జొన్నాడ వెంకటలక్ష్మి ప్రారంభించారు. 150 మంది మందికి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో వైస్ సర్పంచ్ జొన్నాడ వాసు, గ్రామ నాయకులు సత్యంనాయుడు, ధనుంజయ రావు, డ్రైవర్, వైద్యులు స్వాతి, శ్రీనివాస్, పికెరీఒ, శ్రీనివాసు, హౌస్ సర్జన్స్ కె.షైని, సూతన, ఎం.నిఖిల తదితరులు పాల్గొన్నారు.

నేడు భోగాపురం మండల సమావేశం

ప్రజాశక్తి-భోగాపురం

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపిడిఒ నీలం అప్పలనాయుడు తెలిపారు. ఎంపిపి ఉప్పాడ అనూష రెడ్డి అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

జంతు సంక్షేమ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలి

నెల్లిమర్ల : మండల జంతు సంక్షేమ కమిటీ ఏర్పాటు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ గో సంరక్షణ జిల్లా నాయకులు దీప్తి మాటర్‌శ్రీ లైజనాధికి శుక్రవారం వినతి అందించారు. కార్యక్రమంలో గోసంరక్షణ కమిటీ డివిజనల్ కార్యదర్శి సభ్యులు కె.వి.ఆర్.సత్యనారాయణ, జిల్లా నాయకులు రూన్ఫ్రీ, ఎర్ర మనోహర్, పెన్మెంటి అప్పలనాయుడు పాల్గొన్నారు.

జగన్‌తోనే సంక్షేమం సాధ్యం

ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

ప్రజాశక్తి - పూసపాటిరేగ

ముఖ్యమంత్రి జగన్‌తోనే ప్రజా సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. శుక్రవారం మండలంలోని చింతపల్లి-1 సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల కాలంలో అందించిన సంక్షేమ పథకాలతోపాటు ప్రభుత్వం వచ్చాక కలిగే మేలును వారికి వివరించారు. ప్రభుత్వ పనితీరు గురించి ప్రజలనడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో జగనన్నను మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. ప్రజా సంకల్ప పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గడిచిన నాలుగేళ్ల కాలంలో కరోనా వంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటూ సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు, జెసిఎస్ మండల కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు బర్రి చిన్నప్పన్న, వైస్ ఎంపిపిలు ఎన్.సత్యనారాయణరాజు, అల్లాడ రమేష్, మహంతి జనార్ధనరావు, సర్పంచ్ బర్రి ముసలి పాల్గొన్నారు.



పూసపాటిరేగ.. కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ

వేపాడ : మండలంలో ఆతవ గ్రామంలో జగనే ముఖ్యమంత్రిగా ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి డి.సత్యవంతుడు మాట్లాడారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ వి.వి.చినరాము నాయుడు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు ఎన్.వెంకట్రావు, సర్పంచ్ గొంప వేమన రామునాయుడు, ఇఒపిఆర్‌డి ఉమ, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ గొర్రె రాంబాబు, పంచాయతీ కార్యదర్శి నానిబాబు, నాయకులు పాల్గొన్నారు.

బొండపల్లి : పేదల సంక్షేమం కోసం వైసిపి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని ఎంపిపి చల్ల చలంనాయుడు తెలిపారు. శుక్రవారం మండలంలోని బి.రాజేరు పంచాయతీ ఆవరణలో ఎంపిడిఒ వైవి.రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు బొద్దల చిన్నంనాయుడు, గొట్లాం పిఎసిఎస్ అధ్యక్షులు మహంతి రమణ, సర్పంచ్ ఈదుబిల్లి కృష్ణ, ఇఒపిఆర్‌డి సిహెచ్.సుగుణాకరరావు, ఎఇ మల్లికార్జునరావు, హౌసింగ్ ఎఇ బివి.రామరాజు, రాచకిండాం పిఎసిఎస్ అధ్యక్షులు గొల్లు సతీష్, జెసిఎస్ మండల కన్వీనర్ పల్లి రఘు, ఎంపిటిసి సభ్యులు తాళ్లపూడి అప్పలనాయుడు, వైస్ సర్పంచ్ లచ్చిరెడ్డి జోగారావు, తదితరులు పాల్గొన్నారు.



రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మాది రైతు ప్రభుత్వం

ఎమ్మెల్యే శంబంగి

ప్రజాశక్తి-బొబ్బిలిరూరల్

తమది రైతుల మేలు కోరే ప్రభుత్వమని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు తెలిపారు. శుక్రవారం మండలంలోని పక్కి, దిబ్బగుడ్డివలస, గోపాలరాయుడుపేట గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన అవసరం లేకుండా సొంతూరిలో విత్తనాలు, ఎరువులు అందించేందుకు రైతు భరోసా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి శంబంగి లక్ష్మి, వేణుగోపాలనాయుడు, జెడ్‌పిటిసి సంకిలి శాంతకుమారి, సర్పంచ్ గంట పైడిరాజు, ఉప సర్పంచ్ అల్లు రామూర్తి, కొరటం సర్పంచ్ చీకటి శ్రీకాంత్, పాముటవలస సర్పంచ్ చప్ప ఈశ్వరరావు, సుందరాడ సర్పంచ్ అద్దంకి దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

బాబుతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ

మాజీ ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు



బొండపల్లి.. కరపత్రాలను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు

ప్రజాశక్తి-బొండపల్లి

చంద్రబాబు అధికారంలోకి రావడం ద్వారా రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ అని మాజీ ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు తెలిపారు. శుక్రవారం మండలంలోని ఎం.కొత్తవలస, కొవ్వాడపేట గ్రామాల్లో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి బండారు బాలాజీ, వేమలి చైతన్యబాబు, డి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వేపాడ : మండలంలోని బల్లంకి గ్రామంలో టిడిపి మండల అధ్యక్షులు గొంప వెంకటరావు ఆధ్వర్యాన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ ఇంటింటికీ వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. టిడిపి మినీ మేనిఫెస్టోపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తెలుగు మహిళా నియోజకవర్గ అధ్యక్షులు గుమ్మడి భారతి, ఎంపిటిసి గొంప తులసి, నాయకులు గుమ్మడి రాంబాబు, నాగల సౌరి, సూర్యం, దేవుడు, తదితరులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట : మండలంలోని తిమిడి గ్రామంలో శుక్రవారం బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని టిడిపి మండల అధ్యక్షులు జి.ఎస్.నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ఇంటింటికి వెళ్లి పంపణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి యూనిట్ ఇన్‌ఛార్జి రాయవరపు రవి శంకర్, బూత్ కన్వీనర్లు వర్రి రాజు, కర్రి జోగారావు, బోనంగి జ్యోతి, తిమిడి ఉప సర్పంచ్ బర్ల స్వామినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

నెల్లిమర్ల : వల్లూరు పంచాయతీ పెద తరిమి గ్రామంలో బాబు షూరిటీ–భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని టిడిపి నాయకులు సువ్వాడ రవిశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్యారంటీ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు పంచాది జగన్నాథం, ఎం.శ్రీను, లెంక సూర్యారావు పాల్గొన్నారు.

గుర్ల : బాబుతో రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారంటీ ఉంటుందని టిడిపి బిసి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వెన్నె సన్యాసినాయుడు తెలిపారు. శుక్రవారం పల్లిగండ్రేడులో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ భవిష్యత్తుకు గ్యారెంటీ బాండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐటిడిపి నాయకులు నాగుల పల్లి నారాయణ రావు, బూత్ కన్వీనర్ మజ్జి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే దళితులకు రక్షణ

విజయనగరం కోట : రాష్ట్రంలో దళితులను ఊచకోత చేస్తుంటే రాష్ట్రంలో సామాజిక న్యాయం ఎక్కడ ఉందని టిడిపి రాష్ట్ర ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఎంఎస్ రాజు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులపై చేస్తున్న దమనకాండకు నిరసనగా టిడిపి ఆధ్వర్యాన 'దళిత శంఖారావం' కార్యక్రమం మెసానిక్ టెంపుల్‌లో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఎస్ రాజు మాట్లాడుతూ 16 నెలలు జైల్లో ఉండి బయటకు వచ్చిన ఆర్థిక ఉగ్రవాది సామాజిక సాధికారత బస్సుయాత్రపై పూలే, అంబేద్కర్, కొమరం భీమ్ ఫోటోలు పెట్టుకొని తిరగడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మాల, మాదిగ, రెల్లి, బిసిలకు ఎక్కువ అవకాశాలు ఇచ్చి అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చారని అన్నారు. ఎవరి హయాంలో సామాజిక న్యాయం ఉందో చర్చకు సిద్ధమని అన్నారు. ప్రభుత్వ పదవుల్లో ఒక్క సలహాదారుడైన ఎస్‌సిల నుంచి ఉన్నారా అని ప్రశ్నించారు. టిడిపి హయాంలో దళిత నాయకులను స్పీకర్ చేసిన ఘనత చంద్రబాబుదన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ వచ్చిన తర్వాత ఆ సిఫారసులు అమలు చేశారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే భావితరాలకు భవిష్యత్తు ఉంటుందని గ్యారెంటీ ఉంటుందని అన్నారు. రానున్న జనవరి 10వ తేదీన లక్ష మంది దళితులతో ఈ రాష్ట్ర ప్రభుత్వంపై దండయాత్ర చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నెల్లిమర్ల, పార్వతీపురం నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు కర్రోతు బంగార్రాజు, బోనెల విజయచంద్ర, ఎస్‌సి సెల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వేపాడ... ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు గొంప కృష్ణ, గొంప వెంకటరావు



సదస్సులో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తమ్మినేని సూర్యనారాయణ

మహాధర్నాను జయప్రదం చేయండి

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తమ్మినేని సూర్యనారాయణ

ప్రజాశక్తి-బొబ్బిలి

ఈ నెల 27, 28వ తేదీల్లో విజయవాడలో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తమ్మినేని సూర్యనారాయణ కోరారు. శుక్రవారం పట్టణంలోని వేణుగోపాలస్వామి మండపం వద్ద సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు అధ్యక్షతన సదస్సు ఏర్పాటుచేశారు. ఈ సదస్సులో ఆయనతోపాటు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో, రాష్ట్రంలో కార్మిక వర్గానికి తీవ్రంగా హాని చేస్తున్నాయన్నారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఏవీ లేకుండా వెట్టిచాకిరీ చేయించుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెడుతోందని మండిపడ్డారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దొరికిన కాడికి అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని దివాళా తీయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు, కార్మికులు ఐక్యమై మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో అంగన్వాడీ యూనియన్ బొబ్బిలి ప్రాజెక్టు నాయకులు జె.కామేశ్వరి, బి.నిర్మల, ఆర్‌పిల యూనియన్ నాయకులు లతా, మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం నాయకూలు రౌతు సత్యవతి, ఆశాల సంఘం నాయకులు లంక శాంతమ్మ కార్మికులు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : ఈనెల 27,28తేదీల్లో విజయవాడ జింఖానా మైదానంలో సిఐటియు ఆధ్వర్యాన చేపట్టిన మహాధర్నాకు తరలిరావాలని నగర కార్యదర్శి బి.రమణ పిలుపునిచ్చారు. శుక్రవారం కన్యకా పరమేశ్వరీ కోవెల జంక్షన్ లో భవన నిర్మాణ కార్మికులతో కలిసి వాల్‌పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు త్రినాథ్, తది తరులు పాల్గొన్నారు.

మంచిగా ఆలోచించాలి

హైకోర్టు జడ్జి చీమలపాటి రవికుమార్

ప్రజాశక్తి-మెరకముడిదాం



మాట్లాడుతున్న హైకోర్టు జడ్జి రవికుమార్

సమాజంలో అందరితో మంచిగా ఉంటూ, మంచిగా ఆలోచిస్తూ, మంచిని పెంచాలని హైకోర్టు జడ్జి చీమలపాటి రవికుమార్ ఆకాంక్షించారు. తన తండ్రి చీమలపాటి సూర్యనారాయణతో కలిసి స్వగ్రామమైన బైరిపురానికి శుక్రవారం ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, నాయకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం అయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులను, పుట్టిన ఊరిని ఎన్నటికీ మరువ కూడదన్నారు. సన్మార్గంలో నడిస్తే ఎప్పుడూ న్యాయం జరుగుతుందన్నారు. తాను ఇప్పుడు ఈ స్థాయిలో ఉన్నానంటే, అది తన తల్లిదండ్రులు చూపిన మార్గమేనని తెలిపారు. క్రమశిక్షణతో నడిపించబట్టే తనకు ఈ గౌరవం దక్కిందన్నారు. అయినా ఎదిగే కొద్దీ ఒదిగి ఉండాలనేదే తన సిద్ధాంతమని తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు పప్పల క్రిష్ణమూర్తి, కందుల శ్రీనివాసరావు, ఎస్.రాంబాబు, శ్రీధర్, కందుల రామ, బాదం వెంకటరాజు, ఎస్.నర్సింగరావు, ఎస్.వెంకట సత్యనారాయణ, ఎస్ఐ నవీన్ పడాల్ పాల్గొన్నారు.

నేడు, రేపు ఉచిత వైద్య శిబిరం

విజయనగరం : స్థానిక పిజిస్టార్ ఆస్పత్రిలో శని, ఆదివారాల్లో ఉచిత ఎముకల, కీళ్ల వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి అధినేత డాక్టర్ ఎస్‌వి రమణ తెలిపారు. ఉదయం 8గంటల నుంచి డాక్టర్ సతీష్‌కుమార్ పర్యవేక్షణలో నిర్వహిస్తామని తెలిపారు. తుంటినొప్పి, అరుగుదల, మోకాళ్ల నొప్పులు, కండరాల నొప్పి, మెడనొప్పి, నడుమునొప్పి, ఇతర కీళ్ల వ్యాధులకు ఉచితంగా తనిఖీలు చేయడంతో పాటు అవసరమైన పరీక్షలు చేసి మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహావిష్కరణ



వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహావిష్కరణలో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్, జెడ్‌పి చైర్మన్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

కాలజ్ఞాన స్ఫూర్తి ప్రదాత వీరబ్రహ్మేంద్రస్వామి కాంస్య విగ్రహాన్ని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు శుక్రవారం ఆవిష్కరించారు. నగరపాలక సంస్థ కార్యాలయం జంక్షన్‌లో విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 4వ డివిజన్ కార్పొరేటర్ మారోజు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ విగ్రహ పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీఠాధిపతి వీరధర్మజ స్వామి, నగర మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, వైసిపి నగర అధ్యక్షుడు ఆశపు వేణు, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జానాప్రసాద్, కార్పొరేటర్ బొద్దూరు గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

అలుగోలు బస్సు సర్వీసు పునరుద్ధరణ

ప్రజాశక్తి-నెల్లిమర్ల

అలుగోలు నుంచి విద్యార్థులు, ప్రయాణికుల కోసం ఆర్‌టిసి బస్సు సర్వీసును పునరుద్ధరించినట్లు జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు తెలిపారు. శుక్రవారం మండలంలోని అలుగోలు నుండి విజయనగరం బస్సు సర్వీస్‌ను ఎంపిపి అంబళ్ల సుధారాణితో కలిసి ఆయన ప్రారంభించారు. బస్సు సర్వీస్ నెల్లిమర్ల, కొత్తపేట, గొర్లిపేట, సీతారామునిపేట, రామతీర్థం, తంగుడుబిల్లి, తమ్మాపురం, సతివాడ, గుషిణి, అలుగోలు, తదితర 15 గ్రామాల ప్రజలకు ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములునాయుడు, వైసిపి మండల అధ్యక్షులు చనమల్లు వెంకట రమణ, వైస్ ఎంపిపి సారికి వైకుంఠంనాయుడు, ఎపి టూరిజం డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



ఆర్‌టిసి బస్సును ప్రారంభిస్తున్న ఎంపిపి, జెడ్‌పిటిసి

రైలుప్రమాద బాధిత కుటుంబాన్ని ఆదుకోండి

ప్రజాశక్తి - జామి

గత నెల 29న అలమండ ఘోర రైలుప్రమాదంలో రెండు కాళు ,, చెయ్యి పోగొట్టుకున్న మోకాసా కొత్తవలస నివాసి సారిక సూరికృష్ణ కుటుంబాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కోరారు. శుక్రవారం జామిలో బాధితుడు సూరికృష్ణ కుటుంబసభ్యులతో కలిసి విలేకరులతో ఆయన మాట్లాడారు. సూరికృష్ణ ప్రతిరోజూ దినసరి కూలీగా ఉపాధి కోసం విశాఖపట్నం వెళ్లి వచ్చేవాడని తెలిపారు. ప్రమాదం జరిగిన తరువాత కృష్ణ కుటుంబం రోడ్డున పడిందని, పిల్లలు చదువుకుంటున్నారని, ఉపాధి లేక కుటుంబమంతా అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని సూరికృష్ణ కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించాలని కోరారు. లేకుంటే రైల్వే అధికారులతో మాట్లాడి ఉపాధి అవకాశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఎమ్‌పి బెల్లాన చంద్రశేఖర్, రైల్వే డిఆర్‌ఎంకు లేఖ రాస్తానని తెలిపారు, సమావేశంలో బాధితుడు కృష్ణ భార్య చిట్టమ్మ, కూతురు లావణ్య, మజ్జి లక్ష్మినాయుడు, మాతృభూమి సేవా సంఘం కార్యదర్శి ఇప్పలవలస గోపాలరావు పాల్గొన్నారు.



బాధిత కుటుంబంతో బీశెట్టి బాబ్జీ

వైసిపి హయాంలోనే గ్రామాల అభివృద్ధి

ప్రజాశక్తి-భోగాపురం

వైసిపితోనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని ఆ పార్టీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చెరుకుపల్లి సచివాలయ పరిధిలో ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం జరిగింది. గ్రామంలో నాలుగున్నర ఏళ్లలో చేపట్టిన సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆయన ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి జెడ్‌పి, మండల పరిషత్తు నిధులు సుమారు 30 లక్షల నిధులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ అప్పలనాయుడు, సర్పంచ్ రిక్క దుర్గాలమ్మ, ఉపసర్పంచ్ రాయి ఈశ్వరరావు, రిక్క అప్పలరెడ్డి, ఎపిఒ ఆదిబాబు, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి, తదితర నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసిపి మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి

ఎల్ఐపిపై ముగిసిన శిక్షణ

ప్రజాశక్తి-శృంగవరపుకోట

బోధన అభ్యసన అభివృద్ధి కార్యక్రమం (ఎల్ఐపి)పై శృంగవరపుకోట, గంట్యాడ మండలాలకు చెందిన గణిత ఉపాధ్యాయులకు ధర్మవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో రెండు రోజులపాటు నిర్వహించిన శిక్షణ శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా కోర్సు డైరెక్టర్ బి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ 6, 7, 8 తరగతులకు సంబంధించి గణితంలో మెళకువలను, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి పరీక్షించి మదింపు చేయడం అనే అంశాలపై బి.కిరణ్ కుమార్, ఎరుకునాయుడు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్‌పి ఎస్‌విఎస్ఎన్ మూర్తి, అరసాడ సురేంద్రనాథ్, ఎంఇఒ బి.నర్సింగరావు పాల్గొన్నారు.

వేపాడ : సోంపురంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో వేపాడ, లక్కవరపుకోట మండలాల సైన్స్ ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణను ఎంఇఒ పి.బాల భాస్కరరావు సందర్శించారు. ఈ సందర్భంగా పలు అంశాలను ఆయన ఉపాధ్యాయులకు వివరించారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ బి.పి.ఎ.రాజు, ఆర్‌పి ఎ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన గురజాడ విద్యార్థులు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

బాలల దినోత్సవం సందర్భంగా జిల్లా గురజాడ గ్రంథాలయం ఆధ్వర్యాన నిర్వహించిన నృత్యం, డ్రాయింగ్, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు, వ్యాసరచన, క్విజ్ పోటీలలో 5 ప్రథమ, 2 ద్వితీయ, 3 తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. సత్యసాయి కమిటీ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో గురజాడ పాఠశాల విద్యార్థులు 2 ప్రథమ, 2 ద్వితీయ, 2 తృతీయ బహుమతులు గెల్చుకున్నారు. అదే విధంగా యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలు రెండు ద్వితీయ బహుమతులు గెల్చుకున్నారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ స్వరూప, ప్రధానోపాధ్యాయులు పి.శేఖర్ అభినందించారు.

నిరాడంబరంగా అతిథిగజపతి జన్మదిన వేడుకలు

ప్రజాశకి-విజయనగరం కోట

టిడిపి విజయనగరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పూసపాటి అతిథి విజయలక్ష్మి గజపతి రాజు పుట్టినరోజు వేడుకలు శుక్రవారం పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలోను, పేర్లవారి వీధిలోని చెవిటి మూగ విద్యార్థుల పాఠశాలలోను నిరాడంబరంగా జరిగాయి. పాఠశాల విద్యార్థులతో కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులను దత్తత తీసుకునేందుకు రూ.54వేలు విరాళంగా అందించారు. ఈ మొత్తాన్ని నియోజకవర్గం అతిథి గజపతితో పాటు టిడిపి నాయకులు అందదజేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.